కథానిక

ఒకటి - మూడు

శ్రీ బి. నాదమునిరాజు

పాపాఘ్నీనది యినుకు తిన్నెల మీద ముగ్గురమూ కూర్చున్నాము. అస్తంగత అరుణకిరణాల కాంతిపడి యెద్దులకొండ మిలమిలా మెరుస్తోంది. తూర్పుదిశనకల పంటపొలాలపైనుంచి పోతురెడ్డి కాల్వమీదగా చల్లగాలి మెల్లగా వీస్తోంది. దృష్టి సారించి నలువైపులా చూస్తే నాల్గుకొండల మధ్య మైదానంలాగుంది మావూరు, మావూరి పరిసరాలూను. ఊరు నానుకునే తూర్పుదిశన దక్షిణ వుత్తరాలుగా ప్రవహించే పాపాఘ్నీనది పెన్నానదికి వుపనదే అయినా వెడల్పులో పెన్నకు సమానంగానే వుంది. అయినా ప్రయోజనమేముంది. ఇసుకలో గోరుచాల్వలు త్రివ్విక్షత్ర సాధ్యాన నీటిని పంటలకు మళ్లించుకుంటూవుంటారు. అంతే! వర్షాకాలంలో ఒకటి రెండు మాసాలు జలజలా కలకలా ప్రవహిస్తూ పారిపోతుంది ప్రవాహం. కండిగోట వద్ద పెన్నానదికి ఆనకట్ట కనుక కడితే ఒక్క కడపజిల్లాలోనే కాదు అనంతపురంలోని కొన్ని ప్రాంతాలు కూడ సస్యశ్యామలాలవుతవి. కాని అనుకునే నాధుడులేడు. అందుకే కరువు ప్రతియేడూ వచ్చి మమ్మల్ని పలకరించి పోతూంటుంది.

మా ముగ్గురికీ ఆపదీపైకి తానకూర్చోవటం అనుదిన కార్యక్రమం. గోపాలు, నేను ఒకేవూరి వాళ్ళమే, పైగా బాల్య స్నేహితులంకూడ. బి. ఎ. పట్టాలుపుచ్చుకుని గోస్లుగిల్లుకుంటూ కూర్చోవట మెందుకని వున్న వూళ్లోనే హైస్కూల్లో టీచర్లుగా పనిచేస్తున్నాం కాని... మా ముగ్గురిలోను మూడవవారు యీ రెండు మాసాలనుంచి ప్రతిరోజూ యిక్కడే కనిపిస్తున్నా ఆయన పుట్టు పూర్వోత్తరాలేం మాకు తెలియవు. రైల్వే ప్రయాణాల్లోను, బస్సు స్టాపింగుల్లోను యేర్పడే కొన్ని పరిచయాలు స్నేహాలుగా మారినట్లే ఆయనతో మాకూను. మాకు, ఆయనకు సాయంసమయాల్లోని వాహ్యాళి ద్వారా స్నేహమయింది. సంవత్సరం క్రితం యెక్కడినుంచోవచ్చి వూరవతల ట్రావెలర్స్ బంగ్లాయెదురుగా ఒక యెకరం పొలంకొని, మధ్య రెల్లుగడ్డితో ఒక పాకవేసుకుని ఒంటరిగా వుంటూడనే ఆయన్ను గురించి మాకు తెలుసు. పాకచుట్టూ పొలంలో వివిధరకాల మొక్కల్ని పెంచుతూ వుంటాడని కూడ మేము విని వున్నాం. ఆయన అభిమాన విషయాలు పూల మొక్కలూ, పుస్తకాలూనట! రాత్రి యే నాలుగైదు ఘంటలో తప్ప ఆయన తోటలోని మొక్కల బాగోగులు చూస్తూనో లేక పుస్తకాలుచదువుతూనో, ఏదైనా వ్రాస్తూనో కాలంగడుపుతూ వుంటారట. ఇదైనా పని మనిషి ద్వారా ఆయన్ను గురించి మా వూరి వారికి తెలిసిన విషయాలు!

ప్రతిరోజూ సరిగ్గా అయిదున్నర ఘంటలకల్లా మేం ముగ్గురమూ నది గట్టున వుండే ఆంజనేయస్వామి గుడి వద్ద కలుసుకుంటూ వుంటాం. తర్వాతా పిచ్చాపాటీ ఏదో మాట్లాడుకుంటూ యిసుకలో నదిని దాటి రెండు ఫర్లాంగుల దూరంలో వుండే పోతురెడ్డి కాల్వవరకు నడిచి తిరిగి వెనక్కి మళ్ళీ యేటిమధ్య ఇసుకలో కూర్చుంటాం. గృహోన్ముఖులయ్యేందుకు లేచేసరికి యెనిమిది ఘంటలవుతుంది. ఇదీ మా కార్యక్రమం.

గోపాలూ, నేను ఆప్తమిత్రుల మయ్యేందుకు కారణం ఒకే వూరి వాళ్ళం కావటం కన్నా, మా యిద్దరి మధ్య భావ సమ్మేళనమే ప్రధాన కారణం. ఇద్దరమూ సాహిత్యప్రియులమే, ఇద్దరిదీ అభ్యుదయ దృష్టే. ఇద్దరి రచనలు కూడ అడపా తడపా ఆంధ్రదేశంలోని ప్రముఖ పత్రికలన్నింటిలోను కనుపిస్తూ వుంటవి కూడ.

మూడో వారి పేరు రంగనాథరావుగారు. ఆయన అరవై వసంతాలకి తక్కువేంచూసి వుండరు. ముగ్గు బట్టలాంటితల, విశాలమైన నుదురు, నిండుగైనపేరైనా భీకరంగాకనుపించని మీసాలు, ఆ వయసులోకూడ వుజ్వలంగా ప్రకాశించే కళ్ళు - ప్రేమ స్నేహార్ద్రాలు వెల్లివిరిసేకంఠస్వరమూ, ఇదీ ఆయన రూపు

మా ముగ్గురి సంభాషణలు సారస్వత రాజకీయాల పరిధి పరిమితం ఆ రెండు రంగాల్లోను మా మిత్రత్రయానికి అపారమైన పాండిత్యం. ఆయన తండ్రి తాతగారు ఆంధ్రదేశంలోని ప్రముఖ కవులు. ఇంకా చెప్పాలంటే వారి వంశమే కవి వంశం. ఆయన తండ్రి బి.ఏ. చదువుతూ వుండగా ఆయనకి పెళ్ళయింది. ఆయన అతని సదువుతో ఆ పెద్ద కుటుంబమంతా ఋణగ్రస్థమై అతని సంసారంకోసం డెబ్బదు రూపాయలు. ముసలి తండ్రి, పెళ్ళికెదిగిన యిద్దరు చెల్లెండ్రు, రాబందుల్లాంటి ఋణదాతలు - అన్నీ అతనికి తెలుసు. కుటుంబంలోని అందరికష్టం అతనికోసం ఆశతో మిల మిలా మెరుస్తూ యెలా యెదురు చూస్తున్నవో అతనెరుగు! ఐనా జాతి స్వాతంత్ర్యము అంతకంటే ముఖ్యమైందని అతని విజ్ఞానం బోధించింది; యువకశక్తి తొందరపరచింది. ఫలితంగా ఉప్పు సత్యాగ్రహంలో అతని కో సంవత్సరం శిక్ష పడింది. ఆ కుటుంబంలోని వారందరి ఆశలు కూలిపోయాయి.

వృద్ధపిత్రి హృదయం మరి కొన్నాళ్ళకే కుంచం పట్టి మరణించింది.

అధికారులు క్షమాభిక్ష నర్థిస్తే విడుదల చేస్తామన్నారు. భార్య, చెల్లెళ్ళు కన్నీటితో ప్రార్థించారతన్ని క్షమాపణ కోరి బయటికి రమ్మని. వారి కన్నీటికి అతడు కరిగిపోయాడు. అతని కళ్ళనుండి కూడ అశ్రువులు జాలు వారినవి. కాని...అతడు విదేశీ ప్రభుత్వాన్ని క్షమించమని కోరేందుకు నిరాకరించేడు. జేళ స్వాతంత్ర్యాన్ని కోరటంతప్పా? తప్పుకాకపోవటమటుంచి ప్రతి భారతీయుని విధ్యుక్త ధర్మంకూడ! అలాంటప్పుడు అపరాధం కాదనుకున్న దాన్ని తప్పని క్షమాభిక్ష నర్థించటం ఆత్మహత్యా సదృశంకాదా?

ఇరవైవయేట నూతన వధువుతో సరస సల్లాపాలాడుకుంటూ, ఒహరి కళ్ళలో మరొహరు నీడలు చూసుకుంటూ కాలగమనాన్నికూడ గుర్తించని స్థితిలో వుండవలసిన అతడు కటకటాల వెనుక ప్రొద్దుగడవక, కాలచక్రం ఆగిపోయిందా అని అనుకోవలసి వచ్చింది. ఆత్మవిశ్వాసం, ఆలోచనలు, ఉద్రేకము, నిరుత్సాహము, బాధ్యత, నిర్లక్ష్యతలు అతనిలో కలగా పులగంగా మేళవింపబడి పిచ్చాడిగా పరివర్తన చెందుతాడాయని యనిపించింది. కాని సెలకూడ తిరక్కముందే జైల్లో అతనికో సహచరుడు లభించాడు. ఆయన ప్రత్యక్షంగా యే స్వాతంత్ర్య పోరాటంలోను పాల్గొనకున్నా ఆయన బయట వుండటం, ఆయన భావాలు ప్రజల్లో నడయాడటం ప్రమాదకరమని భావించింది సామ్రాజ్యవాద ప్రభుత్వం. అందుకే ఆయన్ను విచారణకూడ లేకుండా జైల్లో గ్రుక్కింది. ఆయన తనవెంట బోలెడన్ని పుస్తకాలు తెచ్చుకున్నాడు

ఆయన సాహచర్యంతో అతడు పూర్తిగా మారిపోయాడు. రూపులేని అతని పూహలకొక రూపు వచ్చింది. అతని వుత్సాహ వుత్తేజాలకి ఒక క్రమబద్ధమైన ఒరవడి సిద్ధించింది. అతడు అతడుగాదు. అతనిలోని సారస్వతాభిలాషకీ, కవితాభావాలకి క్రొత్తదారకమైన దోహదం లభించిందాయన వల్ల.

సంవత్సరం తిరిగింది.

అతడు విడుదలయ్యాడు.

ఆ సంవత్సరంలో అతడి సంసారంలో చెప్పుకోదగ్గ మార్పులే సంభవించాయి.

జైలుకు పోయేనాటికి చూలాలుగా వున్న అతని భార్య ప్రసవించింది పుత్రుణ్ణి. అతడి బాధ్యతగాని మరో బొనులో వుత్తిరుమస్తా. నిత్యారతిరం లేక చెల్లెలి సంసారాన్ని తీసుకు వెళ్ళి పోషించవలసి వచ్చింది అతగానికి. తడిగిలబడుతూ నడవలేక నడిచే గుమాస్తా సంసారంమీద మరో సంసారంబడితే యెలా వుంటుందో వూహించండి. ఆ భావమరది దృష్టిలోను, అతగాని సంసారంలోని వారి దృష్టిలోను జైలు కెళ్ళిన అతడు అసమర్థుడు; జులాయి; బాధ్యతారహితుడు. భర్తమీద కొండంత గౌరవంగల అతడి భార్యకూడ సంవత్సరం తిరిగేసరికల్లా వారి భావనలన్నీ నిజమేనని నమ్మే స్థితికొచ్చింది. అతడిలాంటి వాడికి భార్యనయినందుకు తనలో తానే తన్ను తిట్టుకొనేది; తన అదృష్టానికి బిట్టున విలపించేది. పెళ్ళికెదిగిన అతనిచెల్లెళ్ళు మాత్రం యిదన్నీచూస్తూ గ్రుడ్లనీరు గ్రుక్కుకునేవారు.

క్రొత్త భావాలు జీర్ణించుకుని, నూతనశక్తినిపుంజుకొని, జీవితంమీద, సమాజంమీద కొండంత ఆశతో బయటికొచ్చిన యువకుడు మరికొన్ని నాళ్ళకే తన కలలన్నీ కల్లని, తన వూహాసౌధాలన్ని గాలిమేడలని గ్రహించగల్గాడు భావనాగత్తుకు, యథార్థజీవితాలకి యెప్పుడూ చుక్కెదురే! జైలుకెళ్ళకముందతనికి సంసార బాధ్యత లేదు ఆర్థికావసరాల్ని గురించి లోతుగా తెలియదు. కాని నేడతనికి అదే ఒక బ్రహ్మాండమైన ప్రశ్నార్థక రూపంలో ప్రత్యక్షమయింది. జేళభక్తియితడైనా, పీడితతాడిత జనాలకి ఆనందబాష్పాల్ని తెప్పించే అతని రచనలు ప్రచురించే దమ్ము లెవరికున్నవి? జేళే ప్రభుత్వ దమనవీతికి గడగడలాడేవారు ప్రచురణకర్తలు, పత్రికాధిపతులూను. ధైర్యంగా ప్రచురించే కొద్దిపాటి వారుకూడ అతనిలాంటివారే! జోగీ జోగీ రాచుకుంటే రాలేది బూడిదే! ఐనా అలావచ్చే పాతికా ముప్పయ్ రాళ్ళతో సంసారమేలాజరుగుతుంది? ఏదైనా వుద్యోగం సంపాదించాలంటే ముందు తివభావాలన్నీ సమూలంగా చంపుకోవాలి. అలా చంపుకునే వుంటే జైలుకాదు మెడుకు పడేవాడు?

సంవత్సరం తిరిగింది. ఊరంతా చిల్లర అప్పులు. మరో పిల్లాడుకూడ పన్నిండాడు. భార్యా సణుగులు - పెళ్లికెదిగిన చెల్లెళ్ళ దీన వదనాలు అతని క్రమంగా దీనేశ. ఈ వాస్తవిక ప్రపంచంలో అతని విజ్ఞానం కొరగానిది అతడు బ్రతుకు నేర్చినవాడు కాదు. జేళభక్తులుగా చెలామణవుతూ అమాయకుల్లో జీవితాన్ని సుఖమయం చేసుకుంటున్న వారి కోవలోకి అతడు పయనించలేక పోయాడు.

ఒకరోజు బిడ్డకు నాలుగేళ్ళు. ఇంటిల్లిపాదీ అభావంటకి మూడు పూటలుకటికి పస్తు! అతడిభార్యలోని అసహిష్ణుత అవధులుదాటిపోయి భర్త చేతగానితనాన్ని బాగా దుయ్యబట్టింది. అతడు కకావికలై పడ్డాడు. జుట్టు పీక్కున్నాడు. వినురుగా ఇంట్లోంచి బయటకు నడిచాడు. అతనికి జీవితమంటే విసుగు జనించింది. ఈ గుక్కెడి ప్రాణాల్ని పోగొట్టుకుంటే పీడ విరుగుడవుతుందని నిరాశ అతనిలో అలముకొంది. అతనిలోని తెలివితేటలు అతన్ని అపహాస్యం చేస్తూ పకపకా నవ్వాయి. రైల్వే లైను వైపు అతడు గబగబా నడిచాడు మరో అరగంటలో వచ్చే బొంబాయి మెయిల్ క్రిందపడి ఆత్మహత్య చేసుకు మరణించాలని అతనిభావన."

ఇంతలోనే గబగబా చినుకులు రాలాయి.

పడమటివేపు నుంచి మేఘపుంజ మొకటి బాగులు తీసి పరుగెత్తుకొస్తోంది.

పెళపెళ మని ఉరుములు.

"తళుక్, తళుక్" మెఱుపులు.

రంగనాథరావుగారు తమ కథనాన్ని ఆపారు.

మేం ముగ్గురమూ పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ ఊరివైపు నడిచాము.

కథ మధ్యలో నుంచి రసవత్తరమైన ఘట్టంలో ఆగిపోయింది

ఎంత త్వరగా నడిచినా ఆంజనేయ స్వామి గుడివద్దకు చేరేసరికి పూర్తిగా తడిసిపోయాము.

జేవాలయంలోకి వెళ్ళి కూర్చుంటూనే మరింక నేను ఆగలేక "ఆ.....తర్వాత" అడిగాను రావుగార్ని.

రంగనాథరావుగారు మెల్లగా నవ్వి "మీరిద్దరు రచయితలు! భావనాశక్తి కలవాళ్ళు. ఊహించండి నిదానంగా వూహించండి. మీవూహా విధానాన్ని కాగితంమీద పెట్టి రేపు చదివి వినిపించండి. చూద్దాం!" అన్నారు తిరిగి చిన్నగా నవ్వుతూ

మరో కొద్దిసేపట్లో వానచినుకుల వుధృతం తగ్గింది ముగ్గురం యింటికు బయలుదేరబోతున్నాం రంగనాథరావుగారు "మీరిద్దరు యెవరంతకు వారే ఆలోచించండి! ఒహరి వూహల్ని మరొహరు తెలుసుకోగలరూ?" అన్నారు. ఆయన గుబురు మీసాల్లోంచి కొంటెగా ఒక చిరుదరహాసం తళుక్కుమంది. తర్వాత యెవరిదారిన వారు వెళ్ళిపోయాం.

3

పాపాఘ్నీనదీ తటాన మరుసాడు ముగ్గురం కలుస్తూనే రంగనాథరావుగారు మా వంకచూసి చిరునవ్వు చిందిస్తూ "వ్రాశారా?" అన్నాడు.

మేము తలూపాం.

గోపాల్ ముందుగా తను వ్రాసిన దాన్ని మా యిద్దరికి యిలా వినిపించాడు:

"...అతడు తన నిశ్చయాన్ని అమలుజరిపేందుకు నడక సాగించాడు. అతని కాళ్ళలోపాటే అతని మెదడుకూడ కదిలిపోతోంది. అంత సంఘర్షణ అతనిలో తీవ్రంగా సాగుతోంది. రాత్రి పదిగంటలయి వుంటుంది. పట్టణమింకా నిద్దురణలేదు. అతనికనుమ్ము లాగే చీకటికూడ లాంపు పోస్టులమీదతప్ప భయంకరంగావుంది. ఎవరో పిలిచినట్టయింది. తల వంచుకొని గబగబ నడుస్తున్నవాడల్లా వులిక్కిపడ్డాడు. నన్నేనా పిల్చింది? అవును అతన్నే.

"నమస్కారం! మేష్టారూ!" లాంపుపోస్టు వెలుతుర్లో అతడు నమస్కారంచేసిన వ్యక్తిని పరికించి చూచాడు. శాంతివంతమైన కళ్ళు, కలాలాగా సన్నగా పొడుగ్గా వుత్సాహంగా వున్నాడు. ఎక్కడో చూచిన ముఖంలాగే వుంది. కాని గుర్తుతగలటంలేదు.

"మీరు" అతడి పెదాలు విచక్షణగా కదిలాయి.

అతడెంత నిరుత్సాహంగా వున్నాడో అతని యెడుటివ్యక్తత పుత్సాహంగా నున్నాడు. "మీకు నేను గుర్తుండకపోవచ్చు! నాకు మీరు బాగా ఎరుకే! నా పేరు నిరంజనరావు" అన్నాడు నమస్కరించిన వ్యక్తి.

అవును! నిరంజనరావు. లక్షాధికారయిన యువకుడు. నాలుగుమంది లక్షాధికార్ల బిడ్డల్లాగా గాకుండా అతడో అదర్శ వ్యక్తిని, ఓరకమైన స్వామ్మికుడని ఎప్పుడో వినివుండటం అతనికి గుర్తొచ్చింది.

నిరంజనరావు అన్నాడు "మేష్టారూ! మీ ప్రతిభనివిని వుండటమే కాక మీ రచనలు చాల చదివి వున్నాను. మీరు నా అభిమాన రచయితలు కూడాను. ఉన్నత ప్రమాణాలతో, అత్యుత్తమ రచనలతో ఒక సారస్వత పత్రికను వెలువరించాలని చిరకాలం నుంచి అనుకుంటున్నాను. నేనే స్వయంగా రేపు మిమ్మల్ని దర్శించాలని అనుకుంటూంటే మహాత్తుగా మీరే అవుపించారు. ఆ పత్రిక బాధ్యత నంతా మీరు స్వీకరించాలి. మీకే లాంటి విధి నిషేధాలు వుండవు. అంగీకరించండి. మీరు కోరినంత జీత మిచ్చేందుకు అభ్యంతర మేమీ వుండదు" అన్నాడు నిరంజనరావు.

నిరంజనరావు మాటలు విన్న అతడు విభ్రాంతుడయ్యాడు. తిన్నగా నే నమ్మలేక పోయాడు. ఇది కల కాదు కదా? కళ్ళు నలుముకొని మరీ చూశాడు. కాదు, కలకాదు. ఎదురుగా నిరంజనరావు తిన జవాబుకోసం యెదురు చూస్తున్నాడు.

అతడి మాటలు తొట్రుపడ్డాయి. "ఆ-లా-గే" మూడక్షరాలతో తన అంగీకారాన్ని తెలిపాడు.

"ఉదయం మే యింటివద్ద మీ దర్శనం చేసుకుంటాను." నిరంజనరావు కలవు పుచ్చుకున్నాడు

కాని అతడుమాత్రం అయిదు నిముషాలపాటక్కడినుంచి కదలలేక పోయాడు. జరిగిన సంఘటనను గురించే ఊహించుకుంటూ నిలుచున్నాడు. అదృష్ట దురదృష్టాలమీదగాని, కర్మతత్వమీదగాని అతనికి విశ్వాసాలే నాడు లేవు. కాని... ఈ హటాత్ సంఘటనకి అర్థమేమిటి? మరికొన్ని క్షణాలపాటతడు నిరంజనరావు దృష్టిపథాన పడకుంటే యేం జరిగేది? తనలో తాను ప్రశ్నించుకున్నాడు. అంతో యింతో విజ్ఞానం వుందికూడ చేతగాని వాజమ్ములా చావాలని భావించుకున్నందుకు తనలోతానే కుంచించుకు పోయాడు. నూరు యేర్లుల బలం తనవంటిలోకి వచ్చిన వాడిలా వెనుదిరిగి త్వరత్వరగా యిల్లు చేరుకున్నాడు.

తర్వాతి అతని జీవితం పూర్తిగా మారిపోయింది. అచిరకాలంలోనే అతని సంపాదకత్వాన వెలువడిన సారస్వత పత్రిక అందరి మన్ననల్ని పొందింది. అతని కలం వింతవింత పోకడలతో హృద్యమంగా నడుస్తూ వేలాది పాఠకజనాల్ని వశ్యుల్ని చేసుకుంది. సారస్వత జీవిగానే అతడు దళిత జాతుల కెంతగానో సేవచేశాడు."

చదవటం ముగించాడు గోపాల్.

"ఓ హెన్రీ కథలా ముగింపు. ముగింపు యెంత అద్భుతంగావుంది!" నాలో నేనే అనుకున్నాను. గోపాల్ వ్రాసినదాన్ని తర్వాత మరి నేను చదవటం అనవసరమేనెనని కూడా అనుకున్నాను.

రంగనాథరావు గారు చిరుదరహాసాన్ని చిందిస్తూ "మరి మీరు" కళ్లతోనే ప్రశ్నించారు.

మంద్రస్వరంతో కాగితం తీసి నా కథనాన్నిగూడా యిలా వినిపించాను వారిద్దరికి.

"అతడు తన నిశ్చయాన్ని అమలుజరిపేందుకు నడక సాగించాడు. అలా నడుస్తూంటే అతని మెదడు నరాల్లో గత జీవిత స్మృతులన్నీ తారాడాయి. తన కోసమే సర్వస్వమూ అర్పించి తన ఆశలు యీడేరకపోగా భగ్నంకావటం చూచి గుండెపగిలి మరణించిన తండ్రి, పరిస్థితుల ప్రాబల్యంతోను, ఆర్థిక పరిస్థితులు తెచ్చిన అసహనంతోను నాత్తెవివంటి మనసును శిలాభూయిష్టంగా మార్చుకుని తన అస్తిత్వాన్ని అనుదినమూ వేళాళ్ళతో చాటే తన భార్య - చుట్టూ అస్వులవార్చు, ఎటు చైపు దూరినా బోలెడన్ని పుస్తకాలు తెచ్చుకున్నాడు

ఆయన సాహచర్యంతో అతడు పూర్తిగా మారిపోయాడు. రూపులేని అతని వూహలకొక రూపు వచ్చింది. అతని వుత్సాహ వుత్తేజాలకి ఒక క్రమబద్ధమైన ఒరవడి సిద్ధించింది. అతడు అతడుగాదు. అతనిలోని సారస్వతాభిలాషకీ, కవితాభావాలకి క్రొత్తదారకమైన దోహదం లభించిందాయన వల్ల.

సంవత్సరం తిరిగింది.

అతడు విడుదలయ్యాడు.

ఆ సంవత్సరంలో అతడి సంసారంలో చెప్పుకోదగ్గ మార్పులే సంభవించాయి.

జైలుకు పోయేనాటికి చూలాలుగా వున్న అతని భార్య ప్రసవించింది పుత్రుణ్ణి. అతడి బాధ్యతగాని మరో బొనులో వుత్తిరుమస్తా. నిత్యారతిరం లేక చెల్లెలి సంసారాన్ని తీసుకు వెళ్ళి పోషించవలసి వచ్చింది అతగానికి. తడిగిలబడుతూ నడవలేక నడిచే గుమాస్తా సంసారంమీద మరో సంసారంబడితే యెలా వుంటుందో వూహించండి. ఆ భావమరది దృష్టిలోను, అతగాని సంసారంలోని వారి దృష్టిలోను జైలు కెళ్ళిన అతడు అసమర్థుడు; జులాయి; బాధ్యతారహితుడు. భర్తమీద గౌరవంగల అతడి భార్యకూడ సంవత్సరం తిరిగేసరికల్లా వారి భావనలన్నీ నిజమేనని నమ్మే స్థితికొచ్చింది. అతడిలాంటి వాడికి భార్యనయినందుకు తనలో తానే తన్ను తిట్టుకొనేది; తన అదృష్టానికి బిట్టున విలపించేది. పెళ్ళికెదిగిన అతనిచెల్లెళ్ళు మాత్రం యిదన్నీచూస్తూ గ్రుడ్లనీరు గ్రుక్కుకునేవారు.

క్రొత్త భావాలు జీర్ణించుకుని, నూతనశక్తినిపుంజుకొని, జీవితంమీద, సమాజంమీద కొండంత ఆశతో బయటికొచ్చిన యువకుడు మరికొన్ని నాళ్ళకే తన కలలన్నీ కల్లని, తన వూహాసౌధాలన్ని గాలిమేడలని గ్రహించగల్గాడు భావనాగత్తుకు, యథార్థజీవితాలకి యెప్పుడూ చుక్కెదురే! జైలుకెళ్ళకముందతనికి సంసార బాధ్యత లేదు ఆర్థికావసరాల్ని గురించి లోతుగా తెలియదు. కాని నేడతనికి అదే ఒక బ్రహ్మాండమైన ప్రశ్నార్థక రూపంలో ప్రత్యక్షమయింది. జేళభక్తియితడైనా, పీడితతాడిత జనాలకి ఆనందబాష్పాల్ని తెప్పించే అతని రచనలు ప్రచురించే దమ్ము లెవరికున్నవి? జేళే ప్రభుత్వ దమనవీతికి గడగడలాడేవారు ప్రచురణకర్తలు, పత్రికాధిపతులూను. ధైర్యంగా ప్రచురించే కొద్దిపాటి వారుకూడ అతనిలాంటివారే! జోగీ జోగీ రాచుకుంటే రాలేది బూడిదే! ఐనా అలావచ్చే పాతికా ముప్పయ్ రాళ్ళతో సంసారమేలాజరుగుతుంది? ఏదైనా వుద్యోగం సంపాదించాలంటే ముందు తివభావాలన్నీ సమూలంగా చంపుకోవాలి. అలా చంపుకునే వుంటే జైలుకాదు మెడుకు పడేవాడు?

సంవత్సరం తిరిగింది. ఊరంతా చిల్లర అప్పులు. మరో పిల్లాడుకూడ పన్నిండాడు. భార్యా సణుగులు - పెళ్లికెదిగిన చెల్లెళ్ళ దీన వదనాలు అతని క్రమంగా దీనేశ. ఈ వాస్తవిక ప్రపంచంలో అతని విజ్ఞానం కొరగానిది అతడు బ్రతుకు నేర్చినవాడు కాదు. జేళభక్తులుగా చెలామణవుతూ అమాయకుల్లో జీవితాన్ని సుఖమయం చేసుకుంటున్న వారి కోవలోకి అతడు పయనించలేక పోయాడు.

ఒకరోజు బిడ్డకు నాలుగేళ్ళు. ఇంటిల్లిపాదీ అభావంటకి మూడు పూటలుకటికి పస్తు! అతడిభార్యలోని అసహిష్ణుత అవధులుదాటిపోయి భర్త చేతగానితనాన్ని బాగా దుయ్యబట్టింది. అతడు కకావికలై పడ్డాడు. జుట్టు పీక్కున్నాడు. వినురుగా ఇంట్లోంచి బయటకు నడిచాడు. అతనికి జీవితమంటే విసుగు జనించింది. ఈ గుక్కెడి ప్రాణాల్ని పోగొట్టుకుంటే పీడ విరుగుడవుతుందని నిరాశ అతనిలో అలముకొంది. అతనిలోని తెలివితేటలు అతన్ని అపహాస్యం చేస్తూ పకపకా నవ్వాయి. రైల్వే లైను వైపు అతడు గబగబా నడిచాడు మరో అరగంటలో వచ్చే బొంబాయి మెయిల్ క్రిందపడి ఆత్మహత్య చేసుకు మరణించాలని అతనిభావన."

ఇంతలోనే గబగబా చినుకులు రాలాయి.

పడమటివేపు నుంచి మేఘపుంజ మొకటి బాగులు తీసి పరుగెత్తుకొస్తోంది.

పెళపెళ మని ఉరుములు.

"తళుక్, తళుక్" మెఱుపులు.

రంగనాథరావుగారు తమ కథనాన్ని ఆపారు.

మేం ముగ్గురమూ పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ ఊరివైపు నడిచాము.

కథ మధ్యలో నుంచి రసవత్తరమైన ఘట్టంలో ఆగిపోయింది

ఎంత త్వరగా నడిచినా ఆంజనేయ స్వామి గుడివద్దకు చేరేసరికి పూర్తిగా తడిసిపోయాము.

జేవాలయంలోకి వెళ్ళి కూర్చుంటూనే మరింక నేను ఆగలేక "ఆ.....తర్వాత" అడిగాను రావుగార్ని.

రంగనాథరావుగారు మెల్లగా నవ్వి "మీరిద్దరు రచయితలు! భావనాశక్తి కలవాళ్ళు. ఊహించండి నిదానంగా వూహించండి. మీవూహా విధానాన్ని కాగితంమీద పెట్టి రేపు చదివి వినిపించండి. చూద్దాం!" అన్నారు తిరిగి చిన్నగా నవ్వుతూ

మరో కొద్దిసేపట్లో వానచినుకుల వుధృతం తగ్గింది ముగ్గురం యింటికు బయలుదేరబోతున్నాం రంగనాథరావుగారు "మీరిద్దరు యెవరంతకు వారే ఆలోచించండి! ఒహరి వూహల్ని మరొహరు తెలుసుకోగలరూ?" అన్నారు. ఆయన గుబురు మీసాల్లోంచి కొంటెగా ఒక చిరుదరహాసం తళుక్కుమంది. తర్వాత యెవరిదారిన వారు వెళ్ళిపోయాం.

3

పాపాఘ్నీనదీ తటాన మరుసాడు ముగ్గురం కలుస్తూనే రంగనాథరావుగారు మా వంకచూసి చిరునవ్వు చిందిస్తూ "వ్రాశారా?" అన్నాడు.

మేము తలూపాం.

గోపాల్ ముందుగా తను వ్రాసిన దాన్ని మా యిద్దరికి యిలా వినిపించాడు:

"...అతడు తన నిశ్చయాన్ని అమలుజరిపేందుకు నడక సాగించాడు. అతని కాళ్ళలోపాటే అతని మెదడుకూడ కదిలిపోతోంది. అంత సంఘర్షణ అతనిలో తీవ్రంగా సాగుతోంది. రాత్రి పదిగంటలయి వుంటుంది. పట్టణమింకా నిద్దురణలేదు. అతనికనుమ్ము లాగే చీకటికూడ లాంపు పోస్టులమీదతప్ప భయంకరంగావుంది. ఎవరో పిలిచినట్టయింది. తల వంచుకొని గబగబ నడుస్తున్నవాడల్లా వులిక్కిపడ్డాడు. నన్నేనా పిల్చింది? అవును అతన్నే.

"నమస్కారం! మేష్టారూ!" లాంపుపోస్టు వెలుతుర్లో అతడు నమస్కారంచేసిన వ్యక్తిని పరికించి చూచాడు. శాంతివంతమైన కళ్ళు, కలాలాగా సన్నగా పొడుగ్గా వుత్సాహంగా వున్నాడు. ఎక్కడో చూచిన ముఖంలాగే వుంది. కాని గుర్తుతగలటంలేదు.

"మీరు" అతడి పెదాలు విచక్షణగా కదిలాయి.

అతడెంత నిరుత్సాహంగా వున్నాడో అతని యెడుటివ్యక్తత పుత్సాహంగా నున్నాడు. "మీకు నేను గుర్తుండకపోవచ్చు! నాకు మీరు బాగా ఎరుకే! నా పేరు నిరంజనరావు" అన్నాడు నమస్కరించిన వ్యక్తి.

అవును! నిరంజనరావు. లక్షాధికారయిన యువకుడు. నాలుగుమంది లక్షాధికార్ల బిడ్డల్లాగా గాకుండా అతడో అదర్శ వ్యక్తిని, ఓరకమైన స్వామ్మికుడని ఎప్పుడో వినివుండటం అతనికి గుర్తొచ్చింది.

నిరంజనరావు అన్నాడు "మేష్టారూ! మీ ప్రతిభనివిని వుండటమే కాక మీ రచనలు చాల చదివి వున్నాను. మీరు నా అభిమాన రచయితలు కూడాను. ఉన్నత ప్రమాణాలతో, అత్యుత్తమ రచనలతో ఒక సారస్వత పత్రికను వెలువరించాలని చిరకాలం నుంచి అనుకుంటున్నాను. నేనే స్వయంగా రేపు మిమ్మల్ని దర్శించాలని అనుకుంటూంటే మహాత్తుగా మీరే అవుపించారు. ఆ పత్రిక బాధ్యత నంతా మీరు స్వీకరించాలి. మీకే లాంటి విధి నిషేధాలు వుండవు. అంగీకరించండి. మీరు కోరినంత జీత మిచ్చేందుకు అభ్యంతర మేమీ వుండదు" అన్నాడు నిరంజనరావు.

నిరంజనరావు మాటలు విన్న అతడు విభ్రాంతుడయ్యాడు. తిన్నగా నే నమ్మలేక పోయాడు. ఇది కల కాదు కదా? కళ్ళు నలుముకొని మరీ చూశాడు. కాదు, కలకాదు. ఎదురుగా నిరంజనరావు తిన జవాబుకోసం యెదురు చూస్తున్నాడు.

అతడి మాటలు తొట్రుపడ్డాయి. "ఆ-లా-గే" మూడక్షరాలతో తన అంగీకారాన్ని తెలిపాడు.

"ఉదయం మే యింటివద్ద మీ దర్శనం చేసుకుంటాను." నిరంజనరావు కలవు పుచ్చుకున్నాడు

కాని అతడుమాత్రం అయిదు నిముషాలపాటక్కడినుంచి కదలలేక పోయాడు. జరిగిన సంఘటనను గురించే ఊహించుకుంటూ నిలుచున్నాడు. అదృష్ట దురదృష్టాలమీదగాని, కర్మతత్వమీదగాని అతనికి విశ్వాసాలే నాడు లేవు. కాని... ఈ హటాత్ సంఘటనకి అర్థమేమిటి? మరికొన్ని క్షణాలపాటతడు నిరంజనరావు దృష్టిపథాన పడకుంటే యేం జరిగేది? తనలో తాను ప్రశ్నించుకున్నాడు. అంతో యింతో విజ్ఞానం వుందికూడ చేతగాని వాజమ్ములా చావాలని భావించుకున్నందుకు తనలోతానే కుంచించుకు పోయాడు. నూరు యేర్లుల బలం తనవంటిలోకి వచ్చిన వాడిలా వెనుదిరిగి త్వరత్వరగా యిల్లు చేరుకున్నాడు.

తర్వాతి అతని జీవితం పూర్తిగా మారిపోయింది. అచిరకాలంలోనే అతని సంపాదకత్వాన వెలువడిన సారస్వత పత్రిక అందరి మన్ననల్ని పొందింది. అతని కలం వింతవింత పోకడలతో హృద్యమంగా నడుస్తూ వేలాది పాఠకజనాల్ని వశ్యుల్ని చేసుకుంది. సారస్వత జీవిగానే అతడు దళిత జాతుల కెంతగానో సేవచేశాడు."

చదవటం ముగించాడు గోపాల్.

"ఓ హెన్రీ కథలా ముగింపు. ముగింపు యెంత అద్భుతంగావుంది!" నాలో నేనే అనుకున్నాను. గోపాల్ వ్రాసినదాన్ని తర్వాత మరి నేను చదవటం అనవసరమేనెనని కూడా అనుకున్నాను.

రంగనాథరావు గారు చిరుదరహాసాన్ని చిందిస్తూ "మరి మీరు" కళ్లతోనే ప్రశ్నించారు.

మంద్రస్వరంతో కాగితం తీసి నా కథనాన్నిగూడా యిలా వినిపించాను వారిద్దరికి.

"అతడు తన నిశ్చయాన్ని అమలుజరిపేందుకు నడక సాగించాడు. అలా నడుస్తూంటే అతని మెదడు నరాల్లో గత జీవిత స్మృతులన్నీ తారాడాయి. తన కోసమే సర్వస్వమూ అర్పించి తన ఆశలు యీడేరకపోగా భగ్నంకావటం చూచి గుండెపగిలి మరణించిన తండ్రి, పరిస్థితుల ప్రాబల్యంతోను, ఆర్థిక పరిస్థితులు తెచ్చిన అసహనంతోను నాత్తెవివంటి మనసును శిలాభూయిష్టంగా మార్చుకుని తన అస్తిత్వాన్